ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబర్ 2, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# బడ్జెట్‌లోనే హామీలివ్వండి



## ఐదు, ఆరు, పది అంటూ గ్యారెంటీలను ప్రకటించొద్దు

**అమలులో విఫలమైతే ప్రభుత్వానికి చెడ్డ పేరు**

**ప్రజల్లో విశ్వాసం కోల్పోతాం: కాంగ్రెస్ చీఫ్ ఖర్గే**

**ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల నేతలకు సూచన**

**'ఉచిత బస్సు'పై పునరాలోచన: డీకే శివకుమార్**

**తన ప్రకటనను వక్రీకరించారని తర్వాత వ్యాఖ్య**

# దేశంలో అస్థిరతకు యత్నాలు!

**బాహ్య, అంతర్గత శక్తుల ఎత్తులు.. సరిహద్దులపై రాజీ ప్రసక్తే లేదు**

**అంగుళం భూమి కూడా వదులుకోం: ప్రధాని**

**సర్ క్రీక్ వద్ద జవాన్లతో దీపావళి వేడుకలు**





# జూన్‌కల్లా సీఎం మార్పు..

**రేవంత్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం దించేస్తుంది**

**సీఎంగా ఉత్తమ్ లేదా భట్టికి అవకాశం**

**రేవంత్ కాంగ్రెస్‌ను చీలిస్తే బీఆర్ఎస్‌దే పవర్**

**బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, నవంబరు 1 : వచ్చే ఏడాది జూన్‌కల్లా కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపేస్తుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్థానంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేదా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం పదవి

(మిగతా 2వ పేజీలో)

## భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా

# పాదయాత్ర



**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యం: కేటీఆర్**

**ఇప్పుడు జరుగుతున్న నష్టం నుంచి తెలంగాణ కోలుకోవడం కష్టమే**

**రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం అత్యంత నీచం**

**త్వరలో పార్టీ సోషల్ మీడియా బృందంతో సమావేశం**

**కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో మార్గదర్శనం చేస్తున్నారు**

**పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం**

**చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న పోలీసులను వదిలిపెట్టబోమని వ్యాఖ్య**

**కొత్త సంవత్సరంలో కేసీఆర్ జనంలోకి వస్తారని వెల్లడి**

హైదరాబాద్: పార్టీ కార్యకర్తల కోరిక మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రకటించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా తన పాదయాత్ర ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లోకి కుటుంబ సభ్యులను లాగడం అత్యంత నీచమన్నారు. తన కుటుంబాన్ని రాజకీయాల్లోకి లాగుతున్న సీఎం రేవంత్, ఆయన వందిమాగధులపై ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని పేర్కొన్నారు. గురువారం సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో 'ఆస్క్ కేటీఆర్'పేరిట నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు ఇచ్చారు. ఆయా అంశాలు కేటీఆర్ మాటల్లోనే..

### ఈ నష్టం నుంచి కోలుకోవడం కష్టమే..

"తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారింది. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం లేదు. సర్కారు వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు కాంగ్రెస్ ప్రారంభించిన రాజకీయ వేధింపులకు భయపడేది లేదు. కాంగ్రెస్ పాలన ఢిల్లీ నుంచి, ఢిల్లీ కోసమే అన్నట్టుగా తయారైంది. రాష్ట్రం నుంచి పెట్టుబడులు కూడా వెనక్కి మళ్లుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న నష్టం నుంచి తెలంగాణ కోలుకోవడం కష్టమే. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చే పార్టీకి తెలంగాణను ముందుకు తీసుకెళ్లడం అతిపెద్ద సవాల్‌గా మారుతుంది.

### రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం నీచం

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. సుమారు రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురయ్యాను. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థం కాదు. రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నీచ రాజకీయ సంస్కృతి అత్యంత హీనదశకు చేరుకుంది. కాంగ్రెస్‌ను ఐదేళ్ల కోసం ప్రజలు

(మిగతా 2వ పేజీలో)

## విలువల కొలువుగా

# బాపూఘాట్

**మహాత్ముని సిద్ధాంతాలు, నైతికతపై బోధన..**

**ప్రపంచంలో ఎత్తయిన గాంధీ విగ్రహం ఏర్పాటు**

**మూసీ, ఈసీ సంగమంలో సరోవరం నిర్మాణం**

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన.. విస్తృతంగా చర్చలు**



హైదరాబాద్, నవంబరు 1 : మూసీ తీరంలోని బాపూఘాట్‌ను అద్భుతంగా తీర్చి దిద్ది ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును చేస్తోంది. ఇందుకు సంబంధించిన నమూనాలపై అధికారులు చర్చలను ప్రారంభించారు. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో అక్కడ కల్పించాల్సిన ఇతర ఆకర్షణలపైనా సమాలోచనలు జరుగుతున్నాయి. ఈసీ, మూసీ నదుల సంగం ప్రాంతంలో బాపూఘాట్ ఉండడంతో అక్కడ

(మిగతా 2వ పేజీలో)

## 14 ఏళ్ల కిందట వెలిగించిన దీపం ఫలితం

# నేడు కనిపించింది: పవన్ కల్యాణ్

**ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో దీపం-2 సభ**

**ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన పవన్ కల్యాణ్**

**2009 ఎన్నికలు అయిపోయాక అగమ్యగోచరంగా మారిందని వెల్లడి**



ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2009 ఎన్నికలు అయిపోయాక తన జీవితం అగమ్యగోచరంగా అనిపించిందని, ఏంచేయాలో తెలియలేదని వ్యాఖ్యానించారు. అప్పుడు ఐఎస్ జగన్నాథపురం గ్రామానికే వచ్చానని, ఇక్కడి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చి స్వామివారిని వేడుకున్నానని పవన్ వెల్లడించారు. తండ్రీ... నాకు ప్రజల కోసం పనిచేసే శక్తిని ప్రసాదించమని స్వామివారిని ప్రార్థించానని తెలిపారు. కానీ స్వామి తనకు 14 ఏళ్ల పరీక్ష పెట్టాడని... మొదటి ఎన్నికల్లో ఓడిపోయామని తెలిపారు. దాంతో

(మిగతా 2వ పేజీలో)



# పెట్టుబడులే లక్ష్యంగా!

## దిగ్గజ కంపెనీల అధినేతలతో మంత్రి లోకేశ్ చర్చలు

**వారం రోజులు అమెరికాలో పర్యటన**

**రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలపై పారిశ్రామికవేత్తలకు ప్రజెంటేషన్లు**

**మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల, 'రియల్' పెరోట్‌తో విస్తృత చర్చలు**

**విశాఖలో క్లౌడ్ డేటా సెంటర్ కోసం గూగుల్ అధినేతలతో సమావేశం**

**నేటి ఉదయం స్వదేశానికి తిరుగుపయనం**

గత ఐదేళ్లలో పెట్టుబడులు, పరిశ్రమల ఊసే లేని నవ్యాంధ్రకు పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటించారు. ప్రముఖ దిగ్గజ కంపెనీల అధిపతులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలున్నాయో వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్ కార్లు, రియల్ ఎస్టేట్ రంగంలోని ప్రముఖులతో సంప్రదింపులు జరిపి.. అమరావతి మొదలుకొని ఉత్తరాంధ్ర, గోదావరి, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే వివిధ రంగాల్లో అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఆయన పర్యటనలో సీఎంవో సంయుక్త కార్యదర్శి కార్తికేయ మిశ్రా కూడా పాల్గొన్నారు. గత నెల 25వ తేదీన హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిన లోకేశ్.. మర్నాటి నుంచి వరుసగా వారం రోజులపాటు అనేక సంస్థల సీఈవోలు, అధినేతలతో సమావేశమయ్యారు. శుక్రవారం అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో తన పర్యటనను ముగించుకున్న ఆయన.. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు స్వదేశానికి బయల్దేరతారు. ఆదివారంకల్లా హైదరాబాద్ చేరుకుంటారని

(మిగతా 2వ పేజీలో)

## భాగ్యనగరంలో గ్రామాలలో

# పేలని బాణాసంచా!

**ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన వచ్చిందా.! లేదా ఆర్థిక ఇబ్బందులు కారణమా.!**

**కారణం ఏదైనా గాలి నాణ్యత మరింత విషపూరితం కాకపోవడం మంచిది.!**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భాగ్యనగరంలో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ అంబర్పేట్ వరకు గతంలో కంటే ఈ సంవత్సరం టపాసులు, బాలసంచా పేలలేదు టపాసుల బాణసంచా అమ్మకాలు కూడా పడిపోయాయి టపాసులు కాల్చడంలో ఎవ్వరు ముందుకు రాకపోవడం విశేషం, నగరం టపాసుల శబ్దాలతో దద్దరిలే దీపావళి పండుగ నేడు ఎక్కడ పేలని బాణసంచా, టపాసులు ఈ నగర ప్రాంతమే కాదు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అదే పరిస్థితి కారణం ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన వచ్చిందా.! ఆర్థిక ఇబ్బందులు కారణమా.! తెలంగాణ రాజధాని హైదరాబాదులో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి ఢిల్లీ తరహాలోనే హైదరాబాద్ లో వాయు కాలుష్యం నగరవాసులను కలవర పెడుతుంది, దీపావళి ఎఫెక్ట్ ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యత మరింత విషపూరితం అవుతుందనే భయపడ్డా ప్రజలు మేధావులు, ఊపిరి పీల్చుకున్నారు నేడు రియల్ ఎస్టేట్ పడిపోయింది, నగర గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారాలు లేవు, అధిక ధరలు, స్కూల్ ఫీజులు, కాలేజీ ఫీజు లు, ప్రజలను వెంటాడుతున్న సమస్యలు సమస్యల వల్లనే ఖర్చుకు భయపడ్డా ప్రజలు అని భావిస్తున్నారు, గత సంవత్సరంలో సరోజినీ దేవి ఆసుపత్రికి బాణాసంచా కాలుస్తూ గాయపడ్డ బాధితులు వందలాదిగా క్యూ కట్టేవారు ఈ సంవత్సరం ఆసుపత్రికి వచ్చిన 100 మంది బాధితులు వచ్చినట్లు తెలుస్తుంది ఈసారి ప్రజల్లో బాణాసంచాలు పేల్చడంలో అవగాహన వచ్చిందని భావించవచ్చు, ఆర్థిక ఇబ్బందులతో బాణసంచాలు కాల్చడమే మానేసినట్లు తెలుస్తుంది, గత ఏడాదితో పోలిస్తే ఈసారి కేసులు తగ్గాయని అంటున్నారు సరోజినీ దేవి ఆసుపత్రి వైద్యులు ఏది ఏమైనా.! పర్యావరణం కాపాడడం జరిగింది ప్రజల్లో అవగాహన వచ్చిందని అనుకోవడమే మంచిది




# దేశంలో అస్థిరతకు యత్నాలు!

**బాహ్యా, అంతర్గత శక్తుల ఎత్తులు..**

**సరిహద్దులపై రాజీ ప్రసక్తే లేదు**

**అంగుళం భూమి**

**కూడా వదులుకోం: ప్రధాని**

**సర్ క్రీక్ వద్ద జవాన్లతో దీపావళి వేడుకలు**

భుజ్, నవంబరు 1: భారత్ నానాటికీ శక్తిమంతంగా ఎదుగుతుండడం.. ఐకమత్య భావన పెరుగుతుండడం దేశ శత్రువులకు కంటగింపుగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. అందుకే దేశంలో అస్థిరత, అరాచకం సృష్టించేందుకు బాహ్యా, అంతర్గత శత్రువులు పన్నాగాలు పన్నుతున్నారని విమర్శించారు. ఖలిస్థానీ ఉగ్రవాదుల విషయంలో కెనడా–భారత్ దౌత్య సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా దీపావళి నాడు ఆయన జవాన్లతో గడిపారు. గుజరాత్‌లోని రణ్ ఆఫ్ కచ్ జిల్లాలోని సర్ క్రీక్ లైన్ వద్ద త్రివిధ దళాలు, బీఎసఎఫ్ సిబ్బందితో సంభాషించారు. అలాగే సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నర్మద జిల్లాలో ఏకతా విగ్రహం వద్ద నివాళులు అర్పించి.. అక్కడకు వచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దేశ సరిహద్దులపై రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. అంగుళం భూమిని కూడా వదులుకునేది లేదన్నారు. 'సర్ క్రీక్ ప్రాంతాన్ని యుద్ధరంగంగా మలిచేందుకు గతంలో ప్రయత్నాలు జరిగాయి. మన శత్రువు ఎంతో కాలంగా దీనిపై కన్నేసింది. దౌత్యం పేరిట కబళించాలని చూసింది. కానీ నాడు గుజరాత్ సీఎంగా ఉన్న నేను ఆ కుయుక్తులపై గళమెత్తాను. మీరంతా (సైనికులు) రక్షణ కవచంలా నిలిచినందున మాకెలాంటి ఆందోళనా లేదు. ఇది మన శత్రువుకు కూడా తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. అయితే దేశం లోపల, వెలుపల కొన్ని శక్తులు, వికృత మనస్తత్వాలు కలిగినవారు.. వక్రీకరించిన ఆలోచనలతో ఉన్నవారు.. అరాచకం, అస్థిరతల సృష్టికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అర్బన్ నక్సల్స్ దేశాన్ని చీల్చాలని చూస్తున్నారని.. వారితో ఎవరెవరికి బంధం ఉందో గుర్తించాలని ప్రజలకు పిలుపిచ్చారు. ఇక కచ్ ప్రాంతంలో పర్యాటక రంగానికి అధిక అవకాశాలు ఉన్నాయన్నారు.




## నేడో, రేపో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు?

హైదరాబాద్: బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చింది. రెండుమూడురోజుల్లో మూడు స్థానాలకు అభ్యర్థులను పార్టీ అధిష్టానం ఖరారు చేయనుంది. ఒక్కో స్థానానికి మూడేసి పేర్లతో జాబితాను రూపొందించి ఢిల్లీలోని జాతీయ ఎన్నికల కమిటీకి పంపించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రులు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు వచ్చే ఏడాది మార్చి 29తో ఖాళీ కానున్నాయి. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో నలుగురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోనే గెలిచారు. దీంతో ఈ జిల్లాల పరిధిలోని ఒక టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానాలను కచ్చితంగా గెలవాలని రాష్ట్ర నాయకత్వం పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో బలమైన ఎమ్మెల్సీ అభ్యర్థులను నిలిపేలా చేస్తున్న కసరత్తు పూర్తి అయినట్టు పార్టీవర్గాల సమాచారం. శని, ఆదివారాల్లో ఈ మూడు స్థానాలకు ముగ్గురు చొప్పున అభ్యర్థులను (తొమ్మిది మందితో) ప్రతిపాదిస్తూ కేంద్ర ఎన్నికల కమిటీకి జాబితా పంపించనున్నారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల పరిధిలోని ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాల్లో నేతలు టికెట్ కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. పార్టీకి అంతగా బలం లేదని భావిస్తున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి కూడా పలువురు టికెట్ ఆశిస్తున్నారు. ఇటీవల జరిగిన భేటీలో అభ్యర్థుల పేర్లపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, ఎన్నికలు జరగబోయే ఆయాజిల్లాల పార్టీ అధ్యక్షుల నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సంస్థాగత ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ తివారీ అభిప్రాయాలు సేకరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు, ప్రదీప్‌కుమార్‌లతో ఓ ప్రత్యేక కమిటీని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీకి పార్టీనేతలతోపాటు, తటస్తులు కూడా టికెట్ ఆశిస్తున్నట్టు సమాచారం.

## తప్పుడు సమాచారమిస్తే

# క్రిమినల్ చర్యలు

**బీసీ ఏ, ఈలోకి చేర్చాలంటూకొన్ని కులాల వినతులు**

**బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**



కరీంనగర్: బీసీలు కాకున్నా కులగణన సర్వేలో బీసీలుగా నమోదు చేసుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లు ఖరారు చేసే అ్యంశంపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా వేదికగా బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర వివరాలు సేకరించనున్న నేపథ్యంలో భవిష్యత్‌లో ఇవే కీలకమని, దీని ఆధారంగానే రిజర్వేషన్లు, పథకాలు ఉంటాయని వివరించారు. కులాల వారీగా సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుసుకునేందుకు కలెక్టర్లకు బహిరంగ విచారణ చక్కటి అవకాశమని, 13 వరకు జరిగే కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొనాలని సూచించారు. కొన్ని కులాలు డీ నుంచి ఏ కు మార్చాలని, మరికొన్ని కులాలు బీసీ ఏ నుంచి ఎస్టీకి, బీసీ బీ నుంచి ఈకి రిజర్వేషన్లు మార్చాలని నివేదించారని, వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు పమేలా సత్పతి, సత్యప్రకాశ్, కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. బీసీ కమిషన్ బహిరంగ విచారణ రసాభాసగా మారింది. వివిధ బీసీ కుల సంఘాలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వినతిపత్రాలు సమర్పించగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, సంజయ్‌కుమార్ బీసీ కమిషన్‌కు వినతిపత్రమిస్తూ కమిషన్ విచారణపై అనుమానాలు వ్యక్తం చేశారు. బిహార్, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రొసీజర్ ల్యాప్స్ పేరుతో కోర్టు కొట్టివేసిందని, తెలంగాణలో కేవలం కాలయాపన కోసమే విచారణ, సర్వేలు చేస్తుందని దుయ్యబట్టారు. సర్వే కోర్టులో నిలబడుతుందా.. ఏ రకంగా నిలబడుతుందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. తన అభిప్రాయం చెప్పేందుకు కమిషన్ అనుమతించకపోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆక్షేపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కరూ రాకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి బీసీలకు ఏం చేశారని, రిజర్వేషన్ల అమలులో ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించారు. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలను 40% మేరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం!

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణలో ప్రభుత్వ హాస్టల్లో అన్ని గురుకులాల్లో డైట్ కాస్మటిక్ చార్జీలను 40 శాతం మేరకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి స్కూల్ పిల్లల్ని ఉచితంగా పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన తెలంగాణ దర్శిని కార్యక్రమంపైనా వారు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు ప్రజా పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని మరొకసారి రుజువైందని అన్నారు కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



## హైదరాబాద్ అండర్ 15 క్రికెట్ జట్టుకు... లార్డ్స్ విద్యార్థి ఆశ్రిత ఈశ్వర్‌గౌడ్ ఎంపిక

బాలాపూర్, వార్త మిర్రర్ : లార్డ్స్ టాలెంట్ హై స్కూల్ నుండి ఆశ్రిత ఈశ్వర్ గౌడ్ మహిళా క్రికెట్ జట్టు అండర్ 15 హైదరాబాద్ కి బీసీసీఐ ద్వారా అయినందుకు లార్డ్స్ యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం మరియు తల్లితండ్రులు అభినందించారు. కర్ణాటకలోని శివామొగ్గ లో జరగబోవు అండర్ 15 మహిళా క్రికెట్ ట్రోఫీ లో తను పాలుగొంటారని బీసీసీఐ ప్రకటనలో తెలిపారు. ఇట్టి ట్రోఫీ పోటీలు నవంబర్ 21–29 వరకు జరగనున్నాయి. ఆశ్రిత గౌడ్ తన సంతోషం వ్యక్త పరుస్తూ లార్డ్స్ హై స్కూల్ లో చదువటం తన అదృష్టంగా భావిస్తున్నాను అని, ఉపాధ్యాయుల సాకారం,మేనేజ్మెంట్ కృషి వల్ల నేను ఈ స్థాయికి చేరుకోవడం జరిగింది.సంస్థ చైర్మన్ శ్రీ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ ఆశ్రిత మంచి ఆల్ రౌండర్ అని మరియు చదువులో కూడ మంచి నైపుణ్యం కలిగివుందని చెప్పారు. ఈ రోజు తను హైదరాబాద్ అండర్ 15 కి ఎంపిక కావడం ఎంతో సంతోషం గా వుందని తన సంతోషం వ్యక్త పరిచారు .అదే విధంగా సంస్థ వైస్ చైర్మన్ శ్రీ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రిత అండర్ 15 క్రికెట్ జట్టు కి ఎంపిక కావడం మన సంస్థకి గర్వకారణమని తెలిపారు . లార్డ్స్ పాఠశాలలో క్రీడలకు పెద్ద పీట వేస్తుంది.జీవితం అంటే ఒక ఐఐటి లేదా మెడిసిన్ కాదు ప్రతిఒక్కరికీ ఏదో ఒక టాలెంట్ వుంటుంది అది గుర్తించి అందులో తర్ఫీదు ఇవ్వడం స్కూల్ బాధ్యత అని చెప్పారు.సంస్థ డైరెక్టర్ శ్రీమతి సీద్ధాల శ్రీలత మాట్లాడుతూ ఆశ్రిత లాగా మా స్కూల్ లో ఎంతో మంది విద్యార్థులు వున్నారని వారందరికీ మంచి తర్ఫీదు నిచ్చే బాధ్యత మాది అని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ ఎం. ఎల్.మరియన్ ,ఉపాద్యాయులు మరియు తల్లిదం డ్రులు పాల్గొన్నారు



# పెట్టుబడులే లక్ష్యంగా!

టీడీపీ వర్గాలు తెలిపాయి. రెడ్‌మండ్‌లోని మైక్రోసాఫ్ట్ కేంద్ర కార్యాలయంలో సీఈవో సత్య నాదెళ్లతో లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు సహకరించాలని.. రాజధాని అమరావతిని కృత్రిమ మే?ధ (ఏఐ) రాజధానిగా తీర్చిదిద్దేందుకు తోడ్పడాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఐటీ హబ్‌ల ఏర్పాటు ద్వారా ఆంధ్రను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు రచిస్తున్నారని.. రాష్ట్రంలోని ఐటీ టాలెంట్‌పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు పెరిగేలా మైక్రోసాఫ్ట్ సహకరించాలని కూడా కోరారు. రాష్ట్ర సందర్శనకు రావాలని సత్య నాదెళ్లను ఆహ్వానించారు. అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌ను కూడా లోకేశ్ కలిశారు. డిజిటల్ మీడియా, క్లౌడ్ ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉన్న అడోబ్‌ను రాష్ట్రంలోనూ స్థాపించి సేవలను విస్తరించాలని ఆయన్ను కోరారు. డాక్యుమెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, పబ్లిక్ సర్వీసలను క్రమబద్ధీకరించడం.. ప్రభుత్వ వ్యవస్థలను మరింత సమర్థంగా నిర్వహించేలా స్మార్ట్ గవర్నెన్స్, స్మార్ట్ సిటీస్, ఏఐ–డివైస్ సొల్యూషన్స్ అమలులో రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ప్రతిపాదించారు. అలాగే యాపిల్ సంస్థ ఏర్పాటుకు రాష్ట్రం అనువైన ప్రాంతమని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రియా సుబ్రహ్మణ్యానికి ఆయన వివరించారు. పెట్టుబడులు పెట్టేందుకు రావాలని ఆహ్వానించారు. లాస్‌వెగాసలో ప్రారంభం కానున్న ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్ అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎండీ రేచల్, పెప్సికో మాజీ సీఈవో ఇంద్రనూయి, రివేచర్ సీఈవో అశ్విన్ భరత్, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా పియాలతోనూ భేటీ అయ్యారు. టెక్నాలజీ, తయారీరంగంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. గూగుల్ క్లౌడ్ సీఈవో, వైస్ ప్రెసిడెంట్ థామస్ కురియన్, బికాస్ కొలేలను లోకేశ్ కలిశారు. విశాఖలో క్లౌడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. డేటా సేవల రంగానికి ఈ నగరం అనువైన ప్రదేశమన్నారు. ఈ–గవర్నెన్స్, డిజిటల్ విద్యలో తమ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని గూగుల్‌ను కోరారు. విశాఖను స్టార్టప్, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ఇండియా స్పోరా, యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులకు కూడా విజ్ఞప్తి చేశారు. 500 ఫార్చ్యూన్ కంపెనీల అధినేతలతోనూ చర్చలు జరిపారు.

# ఇప్పటికీ ఎల్బీనగర్ సరిహద్దులు సైతం తెలియని మధు యాస్కి గౌడ్ కి మూడుసార్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుధీర్ రెడ్డిని విమర్శించే అర్హత లేదు

## బిఆర్ఎస్ నేత మాధవరం నరసింహారావు ఆరోపణ



ఎల్బీనగర్,1 నవంబర్ 2023 లో ఎల్బీనగర్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మధుయాష్కీ గౌడ్ కి ఇప్పటికీ ఎల్బీనగర్ సరిహద్దులు సైతం తెలియవని, అలాంటి వ్యక్తి ఎల్బీనగర్ నియోజక వర్గానికి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుధీర్ రెడ్డి నీ విమర్శించే స్థాయి లేదని రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మాధవరం నరసింహారావు విమర్శించారు. శుక్రవారం ఎల్బీనగర్ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాధవరం నరసింహారావు మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రాంతంలోని రిజిస్ట్రేషన్ల సమస్య ఏ కాలనీలలో ఉంటాయో కూడా మధు యాస్కి గౌడ్ కి కనీస అవగాహన లేదని గుర్తు చేశారు. 2018లో ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి గెలుపొందిన తర్వాత పార్టీ మారమని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అడిగితే తన సొంత ప్రయోజనాల కోసం కాకుండా మాజీ మంత్రి కేటీఆర్ దగ్గర రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరిస్తే పార్టీ మారుతానని చెప్పారని అన్నారు. అట్టి సమస్య పరిష్కారం కోసం ఒప్పుకున్న ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజిస్ట్రేషన్ల సమస్య దాదాపుగా పరిష్కారం చేయడానికి 118 జీవో తీసుకొచ్చారని చెప్పారు. అట్టి సమస్యల పరిష్కారం లో భాగంగా చిన్న చిన్న సమస్యలు ఉన్న మాట వాస్తవమని, అదే సమయంలో తమ ప్రభుత్వం ఓటమిపాలై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని చెప్పారు. అట్టి సమస్యలను కూడా ఎప్పటికైనా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాత్రమే పరిష్కారం చేస్తారని టీఆర్ఎస్ మాజీ యువజన విభాగం అధ్యక్షులు మాధవరం నరసింహారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు బత్తుల నాగార్జున గౌడ్, ఉజ్జిని హరీష్ రావు, మేకల శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గతంలో మూసి వెంట పేకాట క్లబ్బులు నిర్వహిస్తూ డబ్బులు సంపాదించిన చరిత్ర ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిది కాదా

**హుడా చైర్మన్, ఎమ్మెల్యే కాక ముందుకు నీ ఆస్తులు ఎన్ని ఇప్పుడు నీ ఆస్తులు ఎన్నో బహిరంగ చర్చకు సిద్ధమా....**

***11 ఏళ్లుగా ఎమ్మెల్యే పదవిలో ఉండి రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించని సుధీర్ రెడ్డి దద్దమ్మనా.. కాదా...?***

**సమస్య పరిష్కరించక పోతే రాజీనామా చేస్తానని.. ఐదేళ్లుగా ప్రజలను మోసం చేసింది నిజమా కాదా..?**

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై కాంగ్రెస్ నేతల ఫైర్



ఎల్బీనగర్, 1 నవంబర్ 11 ఏళ్లుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డి అసమర్థత వల్లే రిజిస్ట్రేషన్ల సమస్య ఇంకా పరిష్కారం కాలేదని కాంగ్రెస్ నేతల విమర్శించారు. జీవో నం 118 విషయంపై ఇటీవల మధు యాస్కి గౌడ్ పై చేసిన ఆరోపణలపై వనస్థలిపురం లోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, సామ రమణారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, కిషోర్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, చెన్నగోని రవి, నాయకులు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం చేసే మధుయాష్కి గౌడ్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన చిల్లర మాటలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. మూసీ వెంట పేకాట క్లబ్ లు నిర్వహిస్తూ ఎదిగిన సుధీర్ రెడ్డికి న్యాయవాదిగా ఉన్నత స్థాయికి ఎదిగి విలువలను పాటించే మధుయాష్కి గౌడ్ కి పోలికనా..? అని ప్రశ్నించారు. 2004లో మొదటి సారి ఎంపీగా గెలిచిన తరువాత మధుయాష్కీ ఆస్తులు 2005లో హుడా చైర్మన్ గా , ఆ తర్వాత ఎమ్మెల్యే అయిన తరువాత సుధీర్ రెడ్డి ఆస్తులెన్నో లెక్క తీద్దామా.. ?ఎవరు అక్రమంగా సంపాదించారో తేలుద్దామా.? అని ప్రశ్నించారు. తప్పుల తడకతో జీవో నం.118ను తీసుకువచ్చి కాలనీల ప్రజలను మోసం చేసింది నిజం కాదా అని వారు ప్రశ్నించారు.రెవెన్యూ రికార్డులలో నిషేధిత జాబితా లో ఉన్న ఆ కాలనీ సర్వే నెంబర్ల ను 22%ూ% నుంచి తొలగించ పోవడం మీ అసమర్థత, తెలివి తక్కువ చేతకాని దద్దమ్మ పని కాదా.. అని విమర్శించారు. దీనివల్ల ఇల్లు నిర్మించుకునే వారికి లోన్లు ఒక ఇబ్బందులు పడుతున్న విషయం తెలియదా..? పని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించక పోతే ఆరు నెలల్లో రాజీనామా చేస్తానని.. ఐదేళ్లుగా ఇంకా పరిష్కారం చేయని దద్దమ్మ సుధీర్ రెడ్డి కాదా..? అని ప్రశ్నించారు. 11 ఏళ్లుగా ఎమ్మెల్యే గా సుధీర్ రెడ్డి ఉన్నా సమస్య పరిష్కరించని వ్యక్తి దద్దమ్మ అవుతాడా కాదా అని ప్రశ్నించారు. ఆయన పరిష్కరిస్తే ఇంకా ప్రజలు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆ కాలనీల ప్రజలు వచ్చి తమకు జీవో నం.118 వల్ల అన్యాయం జరిగిందని, ప్లాట్లకు, ఇళ్లకు విలువ లేకుండా పోయిందని, బ్యాంక్ లోన్లు రావడం లేదని ఆఫీసుకు వచ్చి బాధ చెప్పుకోవడం ద్వారానే మధుయాష్కీ స్పందించారని వివరించారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ లో ఉద్యోగాలను పెట్టుకునే దగ్గర నుంచి అధికారుల పోస్టింగ్ ల వరకు డబ్బులు తీసుకున్న చరిత్ర మీది అని విమర్శించారు. ఎల్బీనగర్లో చెరువులను మింగేసిన చరిత్ర ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అని ఆరోపించారు. ఇప్పటికైనా హుందా రాజకీయం చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు.



# సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా డా, ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం

## శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) ఈనెల 9వ భువనగిరి పట్టణం కేంద్రంలో వినాయక చౌరస్తాలో జరగబోయే" సదర్ " సమ్మేళనం కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్: ర్యాకల శ్రీనివాస్ ని జిల్లాశ్రీకృష్ణ యాదవ సంఘం తరపున ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ భువనగిరి పట్టణ కౌన్సిలర్ వడిచర్ల కృష్ణ యాదవ్ పట్టణ శ్రీ కృష్ణ యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు మర్రి పాండు జిల్లా ఉపాధ్యక్షులు గుండబోయిన సురేష్ యాదవ్ బాతుక అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 9న భువనగిరి పట్టణ కేంద్రంలో సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

## శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్కృతి సాంప్రదాయాలకు సదర్ పండగ ప్రతీక.! పాడి పరిశ్రమ ఉపాధి పొందుతున్న యాదవులు పశువుల సంతతి పెరగడానికి మూలాధారమైన దున్నపోతులను పవిత్రంగా చూడడం ఈ సదర్ సమ్మేళనం ప్రత్యేకత అని అన్నారు పుట్ట వీరేష్ యాదవ్ ఈ నెల 9వ తారీకు భువనగిరి పట్టణ కేంద్రంలో సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ యాదవులు యమ ద్వితీయ నాడు వారి పాడి పరిశ్రమకు మూలాధారమైన దున్నపోతులను అలంకరించుకొని డప్పు చప్పులతో వాడవాడలా తిప్పుకుంటూ అందరూ ఒక దగ్గర ప్రధాన సదర్ ను కలిసి వారి ఆశీస్సులు తీసుకొని ఆనవాయితీ గా సదర్ సమ్మేళనం జరుగుతుంది అన్నారు శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్



# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన "ముచ్చర్ల జనార్దన్ రెడ్డి"

కల్వకుర్తి ఊర్కోడ నవంబర్ 1వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కోడ మండలం మాదారం గ్రామంలో బోయ పెద్ద ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతూఅకస్మాత్తుగా మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పేదల పెన్నిధి బిజెపి రాష్ట్ర నాయకులు మరియు కబడ్డీ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మంచి మనసున్న మహారాజు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తక్షణ సహాయం కొరకు వారి కుటుంబానికి రూ"5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం బీజేపీ రాష్ట్ర నాయకులు"ముచర్ల జనార్ధన్ రెడ్డి".

కల్వకుర్తి ఊర్కొండ వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం బొమ్మరాశిపల్లి గ్రామం బుర్వానికుంట తండా కు చెందిన వడ్త్యవత్ గన్య నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది.యువసేన సభ్యుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న పేద ప్రజల పెన్నిధి ముచర్ల జనార్ధన్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయంగా యువసేన సభ్యుల ద్వారా రూ "5000 రూపాయలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరాటే కిరణ్ నాయక్,తిరుపతి నాయక్, కరాటే వినోద్ నాయక్,మురళీ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన కెవిఎన్ రెడ్డి.

కల్వకుర్తి నవంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన కె.వి.ఎన్.రెడ్డిని కల్వకుర్తి కాంగ్రెస్ నేతలు కొండారెడ్డిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి నాయకులు జగన్ జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, దామోదర్ గౌడ్ రామకృష్ణ చంద్రకాంత్ రెడ్డి జంగయ్య రామకృష్ణ శ్రీకాంత్ పడకంటి వెంకటేష్ దున్న సురేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ లకు అన్ని రంగాలలో రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1

కరీంనగర్ జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ని శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా సామాజికంగా,ఆర్థికంగా వెనకబాటుతనానికి గురి అవుతున్నవంటి బలహీన వర్గాలకు (బిసి) రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు ఇతర విద్యా, ఉద్యోగ, ఆర్థిక సంక్షేమ కార్యక్రమాలలో రిజర్వేషన్ సౌకర్యాలను కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు..




# శిబిరాన్ని ముగించుకున్న ఎస్ యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1

జాతీయ సాహస శిబిరం 10వ రోజు సగర్వంగా శిక్షణ ముగించుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్థానిక స్టేట్ వార్ మెమోరియల్, కూనాల్ పత్రిమాత అమ్మవారి దర్శనం, దేశంలోనే అతి ఎత్తైన క్రికెట్ స్టేడియం ధర్మశాల క్రికెట్ స్టేడియం సందర్శన, బ్రిజేశ్వరి వజ్రేశ్వరి శక్తి మాత అమ్మవారి దర్శనం, చాముండేశ్వరి శక్తి పీట్ అమ్మవారి దర్శనం, స్థానికంగా ధర్మశాలలు ఉన్న ముఖ్యమైనటువంటి ప్రదేశాల సందర్శనను 10వ రోజు ఇన్స్పెక్టర్స్ శ్రీ కేతన్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు కాంటినెంట్ లీడర్ డాక్టర్ డాక్టర్ కే స్రవంతి, డాక్టర్ పడాల తిరుపతి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆనందంగా స్థానిక ప్రదేశాల సందర్భంగా ముగించుకొని తిరిగి రీజినల్ మౌంటనీరింగ్ సెంటర్ ను చేరుకున్నారు. నవంబర్ ఒకటవ తారీఖున మెక్ లోడ్ గంజ్ ధర్మశాల నుంచి బయలుదేరి రెండవ తారీఖున ఢిల్లీ చేరుకుంటారు. నవంబర్ 2న ఢిల్లీ నుంచి బయలుదేరి మూడో తారీఖున శాతవాహన విశ్వవిద్యాలయం కరీంనగర్ చేరుకుంటారు. విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కాంటీజంట లీడర్లను రీజనల్ మౌంటనీరింగ్ సెంటర్ అఫీషియట్ ఇంచార్జ్ జితేందర్ అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మరియు శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ మనోహర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు కాంటినెంట్ లీడర్లను అభినంది స్తూ జాగ్రత్తగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు.



# క్షతగాత్రుడిని తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ నవంబర్ 1:-( వార్త మిర్రర్) రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మానవత్వం చాటుకున్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రెండు వాహనాలు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలతో పడిపోవడంతో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ తన సిబ్బందితో కలసి గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.





# ఘనంగా నిర్వహించిన నారాయణపూర్ మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ వార్తా మిర్రర్ ప్రతినిధి....సంస్థాన్ నారాయణపూర్ మాజీ జెడ్పిటిసి, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు, ఆసరా ఫౌండేషన్ చైర్మన్, అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్ల శివశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివశంకర్ జన్మదిన సందర్భంగా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో కల వృద్ధాశ్రమంలో, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆసరా ఫౌండేషన్ సభ్యులు దోర్నాల గజేందర్, చెరుకు రమేష్, మహేష్ చారి, అభినవతేజ తదితరులు నిర్వహించారు. ఎల్బీనగర్ లోని సహారా ఎస్టేట్ దగ్గరలో గల అనాథ ఆశ్రమంలో వృద్ధులతో కలిసి బొల్ల శివశంకర్ భోజనాలు చేసి, వృద్ధాశ్రమంలో పెద్దవారితో ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా బొల్ల శివశంకర్ మాట్లాడుతూ అనాథ ఆశ్రమంలో మీ అందరి మధ్యన నా పుట్టినరోజును జరుపుకోవడం చాలా ఆనందంగా ఉన్నది అని మీలాంటి సీనియర్ సిటిజెన్ల ఆశీర్వాదం పొందడం నాకు సంతోషంగా ఉంది అని అన్నారు.



## వైభవో పేరితంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాలు

**– పట్టు వస్త్రాలను సమర్పించిన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు**

మిర్యాలగూడ నవంబర్ 1:– (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సారధ్యంలో స్వాతి నక్షత్రం సందర్భంగా 726 సంవత్సరాల తర్వాత శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. సతీ సమేతంగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.శరత్ పాల్గొన్నారు. వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, డీ.స్కైలాబ్ నాయక్, రవితేజ, బంటు కిరణ్ , ఆలయ కమిటీ చైర్మన్ పొదిలి శ్రీనివాస్, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, గాలం వెంకన్న , రామలింగం ,సోము సైదిరెడ్డి, హతిరాంనాయక్, యూసుఫ్ పాల్గొన్నారు



## కులగణన ఎన్యుమరేటర్లకు సామాగ్రి అందజేసిన అధికారులు

మిర్యాలగూడ నవంబర్ 1:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఎన్యుమరేటర్లకు సామాగ్రిని తహసీల్దార్ ఎన్. హరిబాబు, స్పెషల్ ఆఫీసర్ ఎడిఎ బి. దేవ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ లు శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పంపిణీ చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సుమారు 25,000 ఇళ్లు ఉండగా సుమారు 294 మంది ఎన్యుమరేటర్లకు సామాగ్రి అందజేశారు. సర్వే నమోదు పత్రాలు, పెన్నులు, ట్యాగ్లు, పెన్సిల్లు తదితర సామాగ్రి అందజేశారు. తొలుత వారినుద్దేశించి వారు మాట్లాడుతూ జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో టిపిఓ సోమయ్య, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టీపిఎస్ అంజయ్య, హెల్త్ అసిస్టెంట్ ఎండీ.జాఫర్ అలీ, సాంబయ్య దయాకర్ రెడ్డిలున్నారు.



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గోపి నాయక్ లారీ కాలిపోయింది.

**-మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్.**

కల్వకుర్తి కడ్తాల్ నవంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:– ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సామాన్యుడి సంపదకు గండి పడుతుందని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు మేడిగడ్డ మాజీ సర్పంచి గోపి నాయక్ లారీ ఈరోజు జొన్నచొప్ప నింపుకొని మేడిగడ్డ గ్రామంలో నుండి వస్తున్న సమీపంలో ప్రమాదవశత్తు విద్యుత్ తీగలకు తగిలి లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ లారీని వెంటనే ఊరు బయటకు దాటించి రోడ్డుపై ఆపేశాడు. అనంతరం ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించాడు. మూడు గంటలు గడిచిన సకాలంలో ఫైర్ ఇంజన్ రాకపోవడం తో చొప్పలారీ అక్కడికక్కడే కాళీ బూడిదైపోయింది. సమాచారం అందుకున్న కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే మేడిగడ్డ చేరుకొని గోపి నాయక్ ను పరామర్శించారు. అనంతరం ప్రమాదాన్ని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ఫైర్ ఇంజన్ వచ్చి ఉంటే ఇంత ప్రమాదం జరిగిఉండేది కాదని లారీ ఓనర్ గోపి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించి మూడు గంటలు గడిచిపోయిన ఫైర్ ఇంజన్ రాకపోవడం బాధాకరమని దశరథ్ నాయక్ అన్నారు. ఫైర్ స్టేషన్ ఆమనగల్ లో ఉంటే క్షణాల్లో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పిఉండేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గోపి నాయక్ లారీ కాలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## లాలాపేట్ సంతోష్ స్టీల్ ప్యాలెస్ లో ఘనంగా దీపావళి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 1... లాలాపేట్ లోని సంతోష్ ప్యాలస్ ఘనంగా దీపాలు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ స్టీల్ ప్యాలెస్ కుటుంబ సభ్యులు రమేష్, పుష్పలత, లక్ష్మీకాంతం, మోనిక, నర్సింగ్ రావు, ప్రవీణ్, సంజీవ్, సందీప్ పాల్గొన్నారు.

# భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రాన్ని కోరింది ఏఐటీయూసీ

**105వ ఆవిర్భావ వేడుకలలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ**




దేవరకొండ నవంబర్ 01 వార్త మిర్రర్ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోరింది కేవలం ఏఐటీయూసీ మాత్రమేనని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ తెలియజేశారు. ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పళ్ళ తర్వాత రెడ్డి భవన్లో ఏఐటీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడుతూ 1920 కి ముందు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించినా అది కేవలం హోమ్ రూల్ మాత్రమే డిమాండ్ చేసిందని ఆయన గుర్తు చేశారు. కానీ 1920వ సంవత్సరంలో బాంబే నగరంలో ఏర్పాటు అయిన మొదటి మహాసభలోనే సంపూర్ణ స్వాతంత్రం డిమాండ్ చేసిందని ఆయన తెలియజేశారు. ఏఐటీయూసీ పుట్టుకొనే ఒక చరిత్ర అన్నారు. హోమ్ రూల్ ఉద్యమంతో బ్రిటిష్ వారి బానిసత్వాన్ని వివిధ పార్టీలు నాయకులు అంగీకరించాయని , కానీ బ్రిటిష్ వారు ఈ దేశాన్ని వదిలిపోవడంతో పాటు సంపూర్ణ స్వాతంత్రం భారతదేశానికి కావాలని పోరాడినటువంటి ఏకైక సంఘం ఏఐటియుసి అని ఆయన కొనియాడారు. ఏఐటీయూసీ ఆవిర్భవించిన తర్వాత 1920 నుండి 1923 మధ్యలో 193 సమ్మెలలో దాదాపు తొమ్మిది లక్షల మంది కార్మికులు పాల్గొని తమ హక్కులను సాధించుకున్న చరిత్ర ఉందన్నారు. 1925 వ సంవత్సరంలోనే అంతరగత యూనియన్ల శత్రుత్వానికి వృధా ప్రయాసలు యాజమాన్యాలతో జరిగే చర్చలు సంప్రదింపులలో కార్మికుల బేరసక్తి సన్నగిల్లుతుందని . చిన్న చిన్న యూనియన్లు ఏర్పాటు చేసి కార్మిక ఉద్యమాన్ని దెబ్బ కొట్టాలని ఆనాడు బ్రిటిష్ వారు చూసారని నేడు ప్రభుత్వాలు కూడా దాన్నే ప్రోత్సహిస్తూ కార్మిక శక్తిని దెబ్బ కొట్టేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ కారణంగా కేవలం పనిచేసే వారు మాత్రమే యూనియన్ లో ఉండాలని, బయట వ్యక్తులు ఉండవలసిన అవసరం లేదని చెబుతున్నది కేవలం కార్మికులను బెదిరించడానికేనన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో లేబర్ మార్కెట్లో మానవ శక్తి సరఫరా అధికమై పోవడంతో కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించడానికి యాజమానులకు తేలికై పోయిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పక్షపాత ధోరణితో ఉంటున్న ఈ పరిస్థితులలో ప్రభుత్వానిచవేత విభాగంగా ఏర్పాటు చేయబడిన పోలీస్ ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలహీనపరిచేందుకు దొరికిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదన్నారు. భారతదేశంలో అతిపెద్ద ట్రేడ్ యూనియన్ గా గుర్తింపు పొందిన ఏఐటియుసి ని మరింత బలపరిచేందుకు కార్మికులు ముందుకు రావాలనిఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి సిపిఐ మండల కార్యదర్శి దీప సుదర్శన్ రెడ్డి రైతు సంఘం మండల కార్యదర్శి పల్లా రంగారెడ్డి ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు నీల వెంకటయ్య నాయకులు ఎండి మైనుద్దీన్ అలముని మల్లయ్య పగిళ్ల బుచ్చయ్య జిల్లా వీరయ్య బుసరాజు మహేష్ పంగ కృష్ణయ్య నరసింహ గ్యార వెంకటేష్ సైదులు పల్లె మధు గోవర్ధన్ బోజ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు మందకృష్ణ మాదిగ రాక

**ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలి రావాలి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 01

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 04 సోమవారం రోజున ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు వేదికగా మాదిగల ధర్మయుద్ధ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మందకృష్ణ మాదిగ కు స్వాగతం తెలియజేయాలని అన్నారు. తరంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు.తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ,రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం ఐతదని మాదిగలు ఎంతో సంతోషించారు కానీ రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు.విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదని ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువానా అని మల్లిఖార్జున్ ఖర్గే ,కొప్పుల రాజు ను చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడు మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 04 న జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ మాదిగ ఉప, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



# త్వరలో తార్నాక చౌరస్తాలో జంక్షన్ కు మోక్షం

**పరిశీలించిన ట్రాఫిక్ పోలీసులు జీహెచ్ఎంసీ అధికారులు**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 1... తార్నాక చౌరస్తా యూ టర్న్తో ఇబ్బం దులు తలెత్తుతున్న నేపథ్యంలో గత ఐదేళ్ల క్రితం మూసివేసిన తార్నాక సిగ్నల్ కు తిరిగి ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.ఈ మేరకు శుక్రవారం ట్రాఫిక్ విభాగం పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు తార్నాక చౌరస్తాలోని సిగ్నల్ను తిరిగి ప్రారంభిం చేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలించారు. తార్నాక చౌరస్తాకు ఇరువైపులా ఉన్న రోడ్లను ఇటు ఆర్టీసీ ఆసుపత్రి, అటు సెయింట్ ఆన్స్ స్కూల్ వరకు తనిఖీ చేశారు. చౌరస్తాకు సమీపంలో ఇరువైపులా ఉన్న బస్టాప్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిటీ జాయింట్ సీపీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ తార్నాక చౌరస్తాలో సిగ్నల్స్ మూసివేసి ఇరువైపులా యూ%-%టర్న్ను ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తీరకపోగా,మరింత ఎక్కువ అయిందన్నారు. రోజు పీక్ టైమ్లో వాహనాలు గంటల తరబడి రోడ్డుపై నిలిచిపోయి తీవ్ర ట్రాఫిక్ జామ్కు కారణమవుతుందని అన్నారు. తార్నాకలో ఫ్లై ఓవర్ సదుపాయం ఉన్నప్పటికీ యూ టర్న్ను వినియోగిస్తున్నారని, ఫ్లై ఓవర్ ఉన్న ప్రాంతాల్లో యూ%-%టర్న్ అవసరం లేదన్నారు. యూ%-%టర్న్ వల్ల వాహనదారులు ఒక కిలో మీటరు మేర అదనంగా ప్రయాణిం చాల్సి వస్తుందని, చాలా మంది వాహనదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని స్టడీ చేసిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తార్నాక చౌరస్తా సిగ్నల్స్ తిరిగి ప్రారంభించాలని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ చర్చించామని, దీంతో జీహెచ్ఎంసీ అధికారులు సైతం అందుకు అంగీకరించినట్లు చెప్పారు. అయితే సిగ్నల్ను తిరిగి ప్రారంభించేందు తదు ఏర్పాట్లను 15 రోజుల్లో పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ ఏసిపి సంపత్ కుమార్, నల్లకుంట ఇన్స్పెక్టర్ రాంబాబు రాంబాబు నగర ఇంజనీరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు నల్లకుంట ఏఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఎస్, జి,ఎఫ్,ఐ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, నవంబర్ 1:– (వార్త మిర్రర్ ప్రతినిధి) అక్టోబర్ 29న హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి అండర్ 17,19 విభాగం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన నలుగురు క్రీడాకారులు గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్రీడాకారులను అభినందించారు. త్వరలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అన్విత్ నిహాల్ రెడ్డి, శశాంక్ వనమాల, అఖిలేష్ గౌడ్, లాస్య లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందిస్తూ విద్యార్థి దశ నుండే చదువు మరియు ఆటలలో విద్యార్థులు రాణించాలని తద్వారా మంచి భవిష్యత్తు పొందవచ్చునని క్రీడాకారులకు సూచించారు. వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ రామకృష్ణను అభినందించారు. జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో క్రీడా ప్రతిభను చాటించి ,రాష్ట్రానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ, విమల, తదితరులు పాల్గొన్నారు.




## కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలి

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని డిమాండ్ చేశారు ఎన్నికల సమయంలో అన్ని పంటలకు బోనస్ అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసగించిందని ఆరోపించారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధర ధాన్యాన్ని విక్రయించుకోలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉందని అన్నారు రైతులను దిగజార్చిందని మండిపడ్డారు కనీస మద్దతు ధర ధాన్యాన్ని కొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## ఘనంగా ఎండి సలీం పాషా జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 01

చౌటుప్పల్ మండల కేంద్రంలోని పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో కోశాధికారి ఎండి సలీం పాషా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాలువా తో సన్మానించి పూలమాలలు వేసి కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండమీది ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, గౌరవ సలహాదారులు మాందోరి గాలయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పిల్ల మల్లేష్, మాజీ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేశ, సహాయ కార్యదర్శి ఏచూరి అనిల్, ప్రచార కార్యదర్శి ఆరుట్ల గణేష్, సలహాదారులు కత్తుల నరసింహ, మాందోరి మహేష్, బండమీది మహేష్, బద్రి నరసింహ, పాసాల ప్రవీణ్, బోదుల మహేష్, యాట సైదులు తదితరులు పాల్గొన్నారు.



## కుల సర్వే సామాగ్రి పంపిణీ సమావేశానికి సూపర్వైజర్ల డుమ్మా అసంతృప్తి వ్యక్తం చేసిన జాయింట్ కలెక్టర్

మిర్యాలగూడ నవంబర్ 1:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సూపర్ వైజర్లు 29 మందిలో 8 మంది హాజరు కావడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎఆర్సి ఫంక్షన్ హాలులో జరిగిన మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6నుండి ప్రారంభమయ్యే సర్వే విషయంలో సామాగ్రి పంపిణీ నుండి పర్యవేక్షణ ఉండాలని కోరారు. పద్ధతి ప్రకారం కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఆయన కోరారు. పది ఇళ్లకు ఒక బ్లాక్ ఎన్యూమరెటర్ వారిపై సూపర్ వైజర్ పర్యవెక్షణ ఉండాలన్నారు. ప్రతి బ్లాక్ పై పర్యవేక్షణ ఉండాలని కోరారు. సర్వేలో మిర్యాలగూడ మునిసిపాలిటీ కీలకమని ఆయన తెలిపారు. సర్వే పకడ్బందీగా పారదర్శకంగా, జాగ్రత్తగా చేయాలని ఆయన కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, స్పెషల్ ఆఫీసర్లు ఎడిఎ బి.దేవ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ శ్రీనివాస్ రావు, డిటిడబ్లుఓ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా కార్యదర్శిగా శిరందాసు శివ పార్వతి



దేవరకొండ నవంబర్ 01 వార్త మిర్రర్ :::::::::

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి మహిళలకు చోటు కల్పించడం శుభ పరిణామం అని నూతనంగా కార్యదర్శిగా ఎన్నికైన శిరాందాసు శివ పార్వతి అన్నారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక హైదరాబాద్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 30న తెలంగాణ చేనేత ఐక్యవేదిక నూతన కార్యవర్గంలోకి మహిళలకు స్థానం కల్పించారు. అదేవిధంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగంలో అధ్యక్షురాలు శ్రీమతి గుజ్జ తార అధ్యక్షతన ఆయా జిల్లాలలో మండలాలలో కమిటీలను నియమించారు. నల్లగొండ జిల్లా దేవరకొండ కార్యదర్శిగా పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరాందాసు శివ పార్వతి ని నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశాలి మహిళా శక్తిని గ్రామ గ్రామాన బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక ద్వారా మహిళలకు మరింత అవకాశాలను కల్పించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి, స్కూల్ గేమ్స్ ఖో-ఖో పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ స్కూల్ విద్యార్థిని తేజస్విని



మిర్యాలగూడ, నవంబర్ 1 :-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ అవంతిపురం పాఠశాలకు చెందిన వై, తేజస్విని ఎనిమిదవ తరగతి విద్యార్థిని, రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14 బాలికల విభాగంలో ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు ఎంపికై ఈనెల 3 తేదీ నుండి పోసాని పెట్, కామారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని, ప్రతిభను కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని పాఠశాల కరస్పాండెంట్ కె, రమాకాంతరావు, ప్రిన్సిపల్ కే ,శారద విద్యార్థునికి అభినందనలు తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల, డివిజన్, జిల్లా, ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.




## చిరుదివ్వలు వెలిగిద్దాం, చిన్నారులను కాపాడుదాం అంటూ కొవ్వొత్తుల ర్యాలీ

మిర్యాలగూడ నవంబర్ 1:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ టూ టౌన్ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో చిన్నారులపై మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా చిరుదివ్వలు వెలిగిద్దాం చిన్నారులను కాపాడుకుందాం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాదురు గోవర్ధన మాట్లాడుతూ దేశంలో చిన్నారులపై మహిళలపై దాడులు జరుగుతుంటే రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనయని ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు మహిళలకు రక్షణ భద్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకు రాళ్లు జానకి మాధవి శైలజ నిర్మల రేణుక శ్రీలత. సుజాత ఫణి మార్గవి రేణుక శిల్ప పాల్గొన్నారు

# చెన్నూరులో 500 కోట్లతో అభివృద్ధి పనులు

### -చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి -

మందమర్రి నవంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి చెన్నూరు నియోజకవర్గంలో 500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వచ్చే సంవత్సరం నాటికి చెన్నూర్ నియోజకవర్గం రూపురేఖలు మారుతాయని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని రామన్ కాలనీ ఆర్ఓబి బ్రిడ్జిపై 40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రజలకు దీపావళి కానుకగా ఆర్వోబి బ్రిడ్జిపై సెంట్రల్ లైటింగ్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.పట్టణంలో సెంట్రల్ లైటింగ్ అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలోని వార్డుల్లో రోడ్లు డ్రైనేజీల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు అందించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి కమిటీ ఆధ్వర్యంలో అర్హులను గుర్తించి త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజాపాలనలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందుతుందని వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలో 108,102 పథకాల ద్వారా అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని అవసరమైతే మరిన్ని వాహనాలు మంజూరు



చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,మాజీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్,రాష్ట్ర నాయకులు దుర్గం నరేష్,గుడ్ల రమేష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్,పట్టణ నాయకులు పైడిమల్ల నర్సింగ్,అంకం రాజ్ కుమార్, కడారి జీవన్ కుమార్,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని లు పాల్గొన్నారు

# పంట నష్ట పోయిన రైతులను అదుకోవాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్

మందమర్రి నవంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి గత రెండు రోజులుగా కుండ పోతగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలుల వలన పంట నేలమట్టం అయ్యి, రైతులు తీవ్రంగా నష్టపోయారని అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ, రైతులు అప్పులు చేసి వేసిన పంట అర్ధాంతరంగా ప్రకృతి విలయానికి ఆవిరైపోతుంటే, దిక్కుతోచని స్థితిలో గుండే పగిలేలా రోదిస్తున్న రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. పత్తికి ఎకరానికి 40 వేల రూపాయలు, వరికి ఎకరానికి 20 వేల రూపాయలు, పెంపుడు జంతువులు మరణిస్తే ఒకదానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నెన్నెల మండల సహయ కార్యదర్శిగంట అనిల్ కుమార్, నెన్నెల గ్రామ రైతు




సంఘం కార్యదర్శి,దుర్గం మొండయ్య, నాయకులు కొండు సాయి కుమార్, సునార్కర్ లింగయ్య, దుర్గం ఇస్తారి, మిరం పోశం, తాళ్ళపల్లి సాగర్, రాంటెంకి దేవయ్య, తాళ్లపల్లి లింగన్న, దుర్గం పోచమ్మ, తాళ్లపల్లి మల్లేష్, దుర్గం రాజం, సునార్కర్ శంకర్, దుర్గం పోచమల్లు లు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు



మందమర్రి నవంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలో, మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దీపావళి పండుగను ప్రజలంతా ఘనంగా జరుపుకున్నారు. దీపావళి హారతి, టపాకాయలు కాల్చి వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. దీపావళిని పురస్కరించుకొని పట్టణంలోని వివిధ కార్మిక కాలనీలలో పలు వార్డుల్లో నివాసాల ముందు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు ఇంటిముందు మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. దీపావళి సందర్భంగా పట్టణంలోని వ్యాపారవేత్తలు తమ వ్యాపార సంస్థలలో లక్ష్మీ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పర్వదినం సందర్భంగా పట్టణంలోని వివిధ ఆలయాలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం పలువురు దీపావళి పర్వదినం సందర్భంగా కేదారేశ్వర వ్రతములు ఆచరించారు.

## సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### -మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు -



మందమర్రి,నవంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం ఇంటింటి సర్వేలో భాగంగా పట్టణంలోని 24 వార్డుల్లో సర్వే రూట్ మ్యాప్ ఎన్ రోల్ మెంట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 6 నుండి ఇంటింటి సర్వే కోసం వచ్చే సిబ్బంది ఇంట్లో వారి పూర్తి వివరాలు సేకరిస్తుందని అన్నారు. కులం ,మతం జనాభా ప్రకారం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేస్తున్న ఈ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించి పూర్తి వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పి తీగల అరుణ,కాంగ్రెస్ నాయకులు మంకు రమేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రులో సౌకర్యాలు మెరుగుపరచాలి

మందమర్రి నవంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, కార్యదర్శి పల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఆసుపత్రిలో పర్మనెంట్ పిల్లల డాక్టర్,ఇతర స్పెషలిస్ట్ డాక్టర్లను, గర్భిణీ మహిళల స్కానింగ్ కొరకు స్కానింగ్ మిషన్, టెక్నీషియన్ మరియు రక్త పరీక్షల రిపోర్టులు వెంటనే అందించేందుకు ల్యాబ్ టెక్నీషియన్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.ఏరియా ఆసుపత్రి, డిస్పెనరీలలో పనిచేస్తున్న వార్డ్ బాయ్ లకు ఇప్పటివరకు యూనిఫామ్ క్లాత్ ఇవ్వలేదని వెంటనే వారికి యూనిఫామ్ క్లాత్ ఇవ్వాలని,ఆసుపత్రుల్లో పర్మనెంట్ ఫార్మసిస్టును నియమించాలని, కేకే1 డిస్పెనరీలో సరిపడా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని కోరారు.గత కొన్ని నెలలుగా డిస్పెన్సరిలో వాటర్ రిఫ్రిజిరేటర్ పనిచేయడం లేదని వెంటనే మరమ్మత్తులు నిర్వహించి అందుబాటులోకి తీసుకు రావాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఏరియాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం స్ట్రక్చరల్ సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన అక్షర



మందమర్రి నవంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాసు అక్షర రాష్ట్రస్థాయి బాలికల విభాగం సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. సెప్టెంబర్ 9న ఆసిఫాబాద్ లోని గిరిజన సంక్షేమ ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి నవంబర్ 2 నుండి 4వ తేదీ వరకు ఆసిఫాబాద్ లోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని రాష్ట్రస్థాయిలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై, పాఠశాలకు జిల్లాకు పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని పిడి విశాల,పిఈటి స్వరూప, ఉపాధ్యాయులు అభినందించారు.ఇదిలా ఉండగా మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన మాసు సావిత్రి – సంతోష్ కుమార్ ల కుమార్తె అక్షర చదువులో రాణిస్తూ మరో వైపు క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయి బాలికల విభాగం సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో పలువురు గ్రామస్థులు విద్యార్థినిని అభినందించారు.రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామ పేరును నిలబెట్టాలని గ్రామస్థులు కోరారు.



## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 1... తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. ప్రీతం ను కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 1.. విద్యతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని నారాయణ విద్యాసంస్థల జీఎం కేవస్ తెలిపారు. నారాయణ కళాశాల స్పోర్ట్స్ మీట్ ను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ మధుకర్ రెడ్డి, ఏవో రాజు, ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో మేధోసంపత్తి ,జ్ఞాపక శక్తి పెరగాలన్న క్రీడలు చాలా ముఖ్యమని, అందులో భాగంగానే నారాయణ కళాశాల ప్రతి సంవత్సరం ఈ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తుంది అని తెలిపారు. నారాయణ సంస్థలు విద్యతో పాటు క్రీడలకు కూడా చాలా ప్రాముఖ్యం కలిగిస్తుంది. విద్యార్థులకు క్రికెట్, చెస్, క్యారం ,బ్యాట్మెంటన్, వాలీబాల్ తదితర క్రీడలను ఆడించడం జరిగిందన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# కొండగట్టులో భక్తుల నిలువు దోపిడీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా కొండగట్టులో పుణ్యక్షేత్రం లో నిలువు దోపిడీ, భక్తులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం. మొదటగా ఆలయంలోకి వాహనాలతో ప్రవేశించాలి. అంటే లేదా వాహన పూజ ఉంటే ప్రైవేటు ఎంట్రీ ఫీజు 150 నుండి ఉంటుంది ఇక కొండమీద ఉన్న ఒక కిరణా షాపు ఇంకో పూజా సామాగ్రి షాపు మనకు దర్శనం ఇస్తాయి. అక్కడ ఏది కొన్న రెండింతలు ఉంటుంది ధర, సరే అని పూజా సామాగ్రి కొనుక్కొని అలా కోనేరులో స్నానం చేసి స్వామివారి దర్శనానికి ఆలయంలోకి వెళ్తే హుండీలు డబ్బులు కాదు, పక్కన పెట్టండి అంటారు. ఆ తర్వాత అర్చన చేయాలంటే 100 రూపాయలు ఇవ్వాలి. ఇది దేవాలయార్చన టికెట్ కాదు, అందులో పూజారి అర్చన టికెట్. అక్కడి నుండి బేతాళ స్వామి దగ్గరికి వస్తే అక్కడ 50 రూపాయలు ఇవ్వండి అర్చన చేస్తాము అని పూజారి అంటారు. అక్కడ నుండి వాహన పూజ దగ్గరికి వస్తే వాహన పూజ టికెట్ ధర ఆలయానికి సంబంధించింది ఉండగా, పూజ చేసిన అనంతరం పూజారి సొంత టికెట్టు రేటు 500 రూపాయలు ఉంటుంది. వాహనాలకు నిమ్మకాయల దండ చిట్టి పూసల దండ కట్టిన వారి టికెట్ వేరే ఉంటుంది. మాళ్ళీ బేతాళ స్వామి దగ్గరికి వెళ్లి ఏదైనా మొక్కు చెల్లించుకుందాం అంటే దాన్ని టికెటు వేరే ఉంటుంది. అక్కడ గుడి బయట ఉన్న వారి టికెట్ కూడా వేరే ఉంటుంది. సరే ఇవన్నీ అయిపోయాయి అని కిందికి వచ్చి వంట చేసుకుందామంటే అక్కడ టికెట్ 500 రూపాయల నుండి 2000 వరకు ఉంటుంది. కనీస నీటి వసతి ఉండదు మరియు బాత్రూం వసతి ఉండదు. సరే ఇవన్నీ పోను మినరల్ వాటర్ కొనుక్కోవాలి అంటే 30 రూపాయలు, అదే కూల్ వాటర్ అయితే 60 రూపాయలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో దోపిడీలు ఉన్నాయి. పైన చెప్పిన ఈ రేట్లన్నీ ప్రైవేటు గా వసూలు చేస్తున్నవి. ఇందులో నుండి ఏ ఒక్క రూపాయి కూడా దేవాలయం హుండీలోకి కానీ దేవాలయంలోకి కానీ వెళ్ళదు. ఇంత జరుగుతున్న దేవాలయ ఈవో ఏం చేస్తున్నారు? భక్తి పేరుతో భక్తులు వెళితే అక్కడ ఉన్న వాళ్ళు మాత్రం దోపిడీయే పరమమదిగా ఇన్ని విధాలుగా దోచుకుంటున్నారు భక్తుల్ని. వీటిపై ఎవరు ఎందుకు నోరు మెదపరు? ఆ కొండగట్టు అంజన్న ఎందుకు మౌనంగా ఉన్నాడో నాకైతే అర్థం కావడం లేదు. నేను మాత్రం మౌనంగా ఉండను భక్తుల్ని దోచుకున్న వారిని ఎవరినైనా సరే వదిలే ప్రసక్తే ఉండదు.




## దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ గా పదవి విరమణ పొందిన బి. నాగ్య

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబరు 1... దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ బి. నాగ్య పదవీ విరమణ పూర్తిచేసిన సంధర్భంగా సహచర అధికారులు ఉద్యోగులు ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.వారు తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా కోదాడ వాస్తవ్యులు. ఎన్.ఐ.టి /వరంగల్ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ మరియు ఐ.ఐ.టి.ఢిల్లీ నుండి ఎమ్.టెక్ ను పూర్తి చేశారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ 1989 బ్యాచ్‌కు చెందిన వీరు 1991 సంవత్సరంలో 15 సెప్టెంబర్‌న రైల్వే సేవలో ఉద్యోగ ప్రస్థానం చేశారు. భారతీయ రైల్వేలో 33 సంవత్సరాలపాటు విజయ వంతమైన సేవలను అందించారు. రైల్వేలో 33 సంవత్సరాల ప్రయాణంలో వారు పూర్ణ,రామగుండం మరియు భద్రాచలం రోడ్ మొదలైన ప్రాంతాలలో ఏరియా ఆఫీసర్ గాబీ కర్ణాటక రాష్ట్రంలోని హుబ్బళ్లి లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గా బీ గుంతకల్లు మరియు పాల్ఘాట్ డివిజన్ లలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గాబీ సికింద్రాబాద్ లో డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్/ఫ్రైట్/బీ హుబ్బళ్లి లో చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్ గా బీ మరియు భువనేశ్వర్లో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ గా మొదలైన వివిధ హోదాల్లో తన భాధ్యతలను నిర్వర్తించారు. హుబ్బళ్లి లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ గా భాధ్యతలను నిర్వహించే సమయంలో అత్యంత కష్టతరమైన కాజిల్ రాక్ నుండి కులెం వరకు రైళ్లకు ఘాట్ క్లియరెన్స్‌ను విజయవంతగా నిర్వహించేవారు. ఈ విభాగాన్ని మీటర్ గేజ్ నుండి బ్రాడ్ గేజ్ కి మార్చినప్పుడు, ఘాట్‌పై ఇనుప ఖనిజం తరలింపుపై భారీ ఒత్తిడి ఏర్పడింది మరియు ఖాళీలను తిరిగి లోడింగ్ పాయింట్‌లకు తీసుకురావడం జరిగింది. ఈ సమయంలో ఇబ్బందులు మరియు కఠినమైన పని ఉన్నప్పటికీ, దక్షిణ మధ్య రైల్వేలో భాగంగా హుబ్లి డివిజన్ చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఆపరేటింగ్ షీల్డ్‌ను పొందింది. ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్,ఫ్రైట్ గా సేవ చేయడానికి పూర్వం గుంతకల్లు డివిజనల్ లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గా సేవలను అందిస్తుండేవారు. రైల్వే సేవలో వారి ముఖ్యమైన భూమిక ద్వారా అనేక



విజయాలు చోటుచేసుకున్నాయి. వాటి వివరాలు: అధికమైన డిమాండ్ ఉన్నప్పుడు గోవా ప్రాం తంలో మెరుగైన ఐరన్ ఓర్ అన్‌లోడింగ్. డివిజన్ విభజన జరిగినప్పుడు గుం తకల్లు డివిజన్‌లో ఐరన్ ఓర్ లోడింగ్ మెరుగుపడింది . ఎస్.సి.సి.ఎల్. బోర్డు ఆమోదం లేకుండానే రైల్వేకు రూ.320 కోట్లతో సత్తుపల్లి రైల్వే లైను మంజూరు చేయబడి, ఆ తర్వాత ఖర్చు రూ.618 కోట్లుగా మారి రైల్వేకు బహుమతిగా ఇవ్వబడింది. తన సుదీర్ఘ రైల్వే సేవలో, అతను దాదాపు 5 సంవత్సరాల పాటు మెస్సరస్ సింగరేణి కాలరీస్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/ కోల్ మూవ్మెంట్ గా డిప్యుటేషన్‌పై సేవలను అందించారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో సహస్ర కుంకుమార్చన,లలిత సహస్రనామాలు:

### కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక నిత్య పూజలు

దేవరకొండ నవంబర్ 01 వార్త మిర్రర్ :దేవరకొండ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు దీపావళి పండుగ సందర్భంగా దేవాలయంలోని శ్రీ దుర్గా మాత అమ్మవారి ఆలయంలో సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. దేవాలయ మండపంలో మహిళలు పున్న శైలజ,వనం పుష్పలత,వనం సుజాత, శిరందాసు శివ పార్వతి ల ఆధ్వర్యంలో అమ్మవారి యంత్రాలకు సహస్ర కుంకుమార్చన లలిత సహస్రనామాలు శివ చాలీసాలతో వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి నైవేద్యములు నివేదనలు చేసి మంగళారతులు సమర్పించారు. అనంతరం ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన శనివారం నాడు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక నిత్య పూజలు నిర్వహిస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ భవాని మృత్యుంజయశ్వర శ్రీ దుర్గా భూముల విరాట్ స్వామి వారి ప్రత్యేక గోత్రనామాలతో పూజలు నిర్వహిస్తామని ఆసక్తి కల భక్తులు ఆలయ కమిటీకి వారి వివరాలను



తెలియజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటుకార్యదర్శి మశ్న మణిదీప్ వడ్డేపల్లి గీత వనం వసంత స్వప్న వనం సింధు వనం మానస గంజి రాజేశ్వరి ఆలయ పురోహితులు రాగిరి రవి సూపర్వైజర్ వెంకటేశ్వర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారి ఆధ్వర్యంలో బీచ్ రోడ్ నందు పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ "కొవ్వొత్తుల ర్యాలీ" ని నిర్వహించిన నగర పోలీసులు

విశాఖపట్నం వార్త మిర్రర్ సాయంత్రం బీచ్ రోడ్ నందు గల విక్టరీ ఎట్ సీ వద్ద నుండి పోలీసు మెస్ వద్ద ఉన్న అమరవీరుల స్మృతి స్థూపం వరకూ నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీ నందు పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్మృతి స్థూపం వద్ద సిపి గారు మాట్లాడుతూ పోలీసు శాఖ లో విధులు నిర్వర్తిస్తూ,పగలూ రాత్రీ పనిచేస్తూ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కోసం, వారిని స్మరించుకుంటూ ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాము , అని మరిచిపోవద్దు, అటువంటి త్యాగం చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం ఎల్లవేళలా అండగా ఉండాలని, వాళ్ళు చేసిన త్యాగం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం, మనం కూడా ఈ రోజు మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం, మన నగరం కోసం ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధముగా ఉందామని ప్రతిజ్ఞ చేసుకుందాం, మాజీ అమెరికా అధ్యక్షుడు ఒక గొప్ప వాక్యం చెప్పారు, అది మనందరం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి, "మన దేశం మన కోసం ఏమి చేసిందని అడగకూడదు,మనం మన దేశం కోసం ఏమి చేశామని ప్రశ్నించుకోవాలి", అలాంటి అవకాశాన్ని మనందరం సద్వినియోగం చేసుకోవాలి, మరొక్కసారి ఈ సందర్భముగా మనందరం మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తామని ఈ సందర్భముగా ప్రతిజ్ఞ చేసుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-01(ఎల్%ఉ% ఓ) అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్., , జాయింట్ సిపి(ఇంచార్జ్) డి.సి.పి-02(ఎల్%ఉ% ఓ) డి.మేరి ప్రశాంతి,ఐ.పీ.ఎస్., గారు ,నగర ఏ.డి.సి.పి లు, స ఏ.సి.పి లు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాదాల రహదారి పశ్చిమనియోజకవర్గం లో

విశాఖపట్నం వార్తమిర్రర్ పశ్చిమ నియోజకవర్గం లో డాకు యార్డ్ రోడ్ బ్రిడ్జి రిపేర్ కారణంగా కొన్ని నెలలుగా ఈ రోడ్డు మూసి వేయబడుట జరిగింది, అత్యంత అవసరముగా , నిత్యం అనేక కొన్ని వందల మంది తిరిగి పగలు తేడా లేకుండా అరచేతి ప్రాణాలు పెట్టుకొని ఈ రోడ్డు ద్వారా ప్రజలు ప్రయాణిస్తున్నారు, దగ్గర రోడ్ గా ఉంటదని ఈ షార్ట్ కట్ రోడ్డు ద్వారా నుఉపయోగించుకుంటున్నారు పారిశ్రామి ప్రాంత ప్రజలు, ప్రమాదాలతో దగ్గర ప్రాంతమైనగా ఉన్న ములగాడ రోడ్డు ద్వారా ఇవాళ పారిశ్రామిక చుట్టుపక్క గ్రామాలు మల్కాపురం, సిందియా, శ్రీహరిపురం ప్రాంత వాసులు అందరూ ఈ రోడ్డు ఉపయోగించుకుంటు న్నారు, కొన్ని తరాలుగా ఉన్న వేరే హౌస్ లో అంతర్జాతీయ అభివృద్ధి,చెందుతున్న తగ్గట్లు ఏ చుట్టుపక్క ములగాడ రోడ్డు గతుకులు మాయం గా వుంది, అత్యంత దారుణంగా, ఒక సాహసంగా , ఈ రోడ్డు ప్రయాణం చేస్తున్నారు, టూ వీలర్స్ ఫోర్ వీలర్స్ వెహికల్స్ విశాఖ సిటీ వెళ్లేదారిలో దగ్గరగా ఉంటాద్ అని ఈ ప్రాంత ప్రజలు, అత్యవసర పరిస్థితిలో అనారోగ్యం హాస్పిటల్ కి వెళ్ళేవారు, వందల సంఖ్యలో ప్రజలు ఈ ములాగడా రోడ్ ను ఉపయోగించుకుంటున్నారు. ఈ రోడ్డు వల్ల అత్యంత ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి పారిశ్రామిక ప్రాంతం లో జీవీఎంసీ వారు నియోజకవర్గం, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రత్యక చర్యలు తీసుకొని ఈ రోడ్డును కొత్తగా విస్తరణ చేయాలని పారిశ్రామిక ప్రాంత ప్రజలు కోరుతున్నారు



## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

మందమర్రి నవంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

స్వర్గీయ మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ గ 40వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.ఇందిరా గాంధీ భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని అని చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేశారని ఆమె సేవలను కొనియాడారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశంలో పేదరిక నిర్మూలన కోసం గరీబ్ హఠావో అనే నినాదంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేశారని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్,రాష్ట్ర నాయకులు దుర్గం నరేష్ ,గుడ్ల రమేష్, నాయకులు పైడిమళ్ళ నర్సింగ్,అంకం రాజ్ కుమార్, మహంత్ అర్జున్, కడారి జీవన్ కుమార్,పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని లు పాల్గొన్నారు.



## లాలాపేట్ ఘనంగా దీపావళి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 1... లాలాపేట్ లో ఘనంగా దీపాలు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ స్టీల్ ప్యాలెస్ కుటుంబ సభ్యులు రమేష్, పుష్పలత, లక్ష్మీకాంతం, మోనిక, నర్సింగ్ రావు, ప్రవీణ్, సంజీవ్, సందీప్ పాల్గొన్నారు.

## లైంగిక దాడికి యత్నం

**- అవమానంతో పురుగుమందు సేవించిన మహిళ**

**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**



మిర్యాలగూడ నవంబర్ 1:-( వార్త మిర్రర్ ప్రతినిధి) వివాహిత ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించగా అవమానభారంతో పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మండలంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ నియోజకవర్గ వేములపల్లి మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన గంట క్రిష్ణయ్య గత నెల 21న రాత్రి సమయంలో వివాహిత ఇంట్లో ప్రవేశించి భయపెట్టి లైంగిక దాడికి ప్రయత్నించారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంట పడడంతో పారిపోయాడు. అనంతరం మహిళ మనస్థాపంతో ఇంట్లో ఉన్న పురుగు మందు సేవించింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితురాలు కుటుంబ సభ్యులు గత నెల 22న ఫిర్యాదు చేశారు. కేసు నమోదు కావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి సమక్షంలో రాజీ చేయడానికి ప్రయత్నించి విషయాన్ని గోప్యంగా ఉంచారు. అదే సమయంలో లైంగిక దాడికి ప్రయత్నించిన కృష్ణయ్య సైతం పురుగులమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. చికిత్స అనంతరం కృష్ణయ్య కోలుకున్నాడు. కానీ బాధితురాలు పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నది. లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసిన రోజే కేసు నమోదు చేసి డిఎస్పీ ఆధ్వర్యంలో విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## సస్పెండ్ చేసిన కానిస్టేబుల్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలి... టీడీఎస్ఎఫ్ విజయ్ నాయక్ డిమాండ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 1..... ప్రభుత్వం విధుల నుండి డిస్మిస్ చేసిన పదిమంది ప్రత్యేక పోలీసులు, సస్పెండ్ చేసిన 37 మంది టీజీఎస్పి కానిస్టేబుల్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేశారు.వారి సమస్యలను వెల్లడించేందుకే రోడ్లు ఎక్కుతున్నారు, పాత పద్ధతులను వదిలేసి కొత్త పద్ధతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి వాళ్ళందరికీ న్యాయం చేసి వాళ్ల సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి నీ కోరుతా ఉన్నామన్నారు.ఇది చేయని యెడల తక్షణమే స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన బుద్ధిఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తాఅని ఉద్యమ నాయకుడు విజయ్ నాయక్ పేర్కొన్నారు.